
# C.C.E.

## Continuous Comprehensive Evaluation

## నిరంతర సమగ్ర మూల్యాంకనం





# నిరంతర మూల్యాంకనం?



ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా – పరీక్షలద్వారానే కాకుండా ఇతర సాధనాల ద్వారా కూడా అంచనా వేయాలి. తరగతి గదిలో, బయట, బోధనా సమయంలో, బోధనేతర సమయంలో - నిరంతరం

# సమగ్ర మూల్యాంకనం?

**కేవలం పాఠ్య విషయాలకే కాక సహపాఠ్యాంశాలు – కళలు, సాంస్కృతిక విద్య, పని, కంప్యూటర్ విద్య, వ్యాయామ విద్య, విలువల విద్య, శక్తి సామర్థ్యాలు, వైఖరులు, నైపుణ్యాలు, జ్ఞానాత్మక అంశాలు**








బడి బయటి జీవనానికి జ్ఞానాన్ని అనుసంధానం చేయడం.

బట్టీ పద్ధతుల నుండి అభ్యసనమును దూరం చేయడం.





పాఠ్య పుస్తక
కేంద్రంగా
కాకుండా పిల్లల్లో
సమగ్ర వికాసానికి
పాఠ్య ప్రణాళికను
పరిపుష్టం
చేయడం.

# పరీక్షలను మరింత సరళం చేసి తరగతి గదిని జీవనానికి అనుసంధానం చేయడం.



# ఉపాధ్యాయులు – విద్యార్థుల మధ్యచర్చ



# విద్యార్థులు ప్రశ్నించుట



# విద్యార్థులు సొంతంగా చదివి, విషయాలను అర్థం చేసుకోవడం.






# స్వీయ మూల్యాంకనానికి అవకాశం.



# ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులే నిర్వహించేటట్లుగా ప్రయోగాలు, ప్రాజెక్టులు ఇవ్వడం.





# ఇతర సబ్జెక్టులతో అనుసంధానం.






# సాంఘిక శాస్త్రం 6 నుండి 8 తరగతుల ఇతివృత్తాలు

1. భూమి - వైవిధ్యం
2. ఉత్పత్తి, వినిమయం మరియు జీవనాధారాలు
3. రాజకీయ వ్యవస్థలు - పరిపాలన
4. సామాజిక వ్యవస్థీకరణ మరియు అసమానతలు
5. మతం - సమాజం
6. సంస్కృతి - సమాచారం

# మూల్యాంకనం - రకాలు

## రెండు రకాలు



**నిర్మాణాత్మక మూల్యాంకనం**
**(Formative Evaluation)**



**సంగ్రహణాత్మక మూల్యాంకనం**
**(Summative Evaluation)**





తరగతిలో జరిగే వివిధ రకాల అభ్యసన ప్రక్రియలలో పిల్లలు విద్యా ప్రమాణాలు ఎంత వరకూ సాధించారో పరిశీలించాలి. ఇందు కోసం భయరహిత వాతావరణంలో, పరీక్షల ఒత్తిడి, బట్టీ పట్టి సమాచారం గుర్తుంచుకునే బాధ లేకుండా ఫార్మాటివ్ అసెస్‌మెంట్, సమ్మేటివ్ అసెస్‌మెంట్ ద్వారా పిల్లల ప్రగతిని మదింపు చేయాలి. 6, 7, 8, 9 తరగతులలో సాంఘిక శాస్త్రములో మదింపు ఎలా నిర్వహించాలో పరిశీలిద్దాం.

## సహజ మదింపు లేదా ఫార్మాటివ్ అసెస్‌మెంట్ ఒక పరీక్షలా కాకుండా రోజువారీ తరగతి గది  అభ్యసన అనుభవాలు, పిల్లల శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక వికాసాలను పరిశీలించాలి.




ద్వైపాక్షిక ఒప్పందాల ప్రతిపై సంతకం చేస్తున్న ప్రధాని మన్మోహన్‌సింగ్ వేషధారణలో ఉన్న విద్యార్థి

### 'సార్క్' విద్యార్థుల మార్క్

ఆకట్టుకున్న నమూనా సదస్సు

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** సమస్యలు తలెత్తినప్పుడు శాంతియుత వాతావరణంలో

### పంచెకట్టులో మొనగాడు.. తెలుగువాడు

**ఘనంగా తెలుగు ఉత్సవాలు**

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** 'పంచెకట్టుటలో ప్రపంచాన మొనగాడు.. మన తెలుగువాడని' సినారే అన్నట్లు.. సంప్రదాయాన్ని మనమే నేర్పించాలని జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భావించారు. తిరుపతిలో నిర్వహించనున్న తెలుగు మహాసభలకు సంబంధించి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలుగు ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నేతల వేషధారులుగాఆహుతులను ఆకట్టుకున్నారు. సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణ వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈవో బాలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటాద్రి, సంబంధం శెట్టి, శ్రీహరి, సుబ్రహ్మణ్యం, పార్వతి, భూదేవి, లక్ష్మి, రమేష్, చంద్రబాబు, భాస్కర్, సురేష్ పాల్గొన్నారు.



పట్టణ వీధుల్లో ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



అల్లూరి సీతారామరాజు వేషంలో విద్యార్థి





ప్రతి పాఠంలోనూ

నిర్దేశించిన విద్యా

ప్రమాణాలు ఎంత

వరకు సాధించారో

పరిశీలించాలి.





## ఆకట్టుకున్న నాణేల ప్రదర్శన

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** పురాతన కాలం నాటికి చెందిన కరెన్సీనోట్లు, నాణేల ప్రదర్శన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయనగర సామ్రాజ్యం, స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి అపురూపమైన నాణాలను ఉపాధ్యాయులు వెలుగులోనికి తీసుకొచ్చారు. స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి భారత జాతీయకాంగ్రెస్ ముద్రించిన కరెన్సీలు, సీతాదేవితో పాటు రాముడు, లక్ష్మణుడుతోముద్రించిన నాణాలను పలువురు ప్రదర్శనలో ఉంచారు. దాదాపు వందేళ్లకు పైబడినవి కూడా ప్రదర్శనలో పెట్టారు. నాణేలు, అణాలు, దమ్మిడీలు, ఈస్టిండియా కంపెనీ కరెన్సీ, అమెరికా, ఆస్ట్రేలియా, ఇరాన్, ఇరాక్, ఎమెన్, శ్రీలంక, నేపాల్, థాయ్‌ల్యాండ్, సింగపూర్, ఇంగ్లాండు, జర్మనీ, బ్రెజిల్, ఇండోనేషియా, చైనా, జపాన్ తదితర ప్రాంతాలకు చెందిన నాణేలను, కరెన్సీ నోట్లను తెప్పించి ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో మురళి, రఘురామిరెడ్డి, సురేష్, రమేష్, చిట్టిబాబు, వెంకటేష్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనశాలను ప్రారంభిస్తున్న డీసీసీ ప్రత్యేక కార్యదర్శి అంజూరు శ్రీనివాసులు, ఎంఈవో బాలయ్య

పరిశీలన కోసం ఉంచిన నాణేలు, కరెన్సీ నోట్లు

ఇందుకోసం తరగతి గది చర్చలు, పిల్లల నోటుపుస్తకాలు, సమాచార సేకరణ పట్టికలు, నివేదికలు, ప్రయోగ నివేదికలు, పిల్లల డైరీలు, చెక్‌లిస్ట్‌లు, గోడపత్రికలు, క్విజ్, సెమినార్, జట్టు పనులు, ప్రాజెక్టులు, సమాచార పట్టికలు సాధనాలుగా ఉపయోగించాలి.

# భాష నేర్చి.. వన్నె తెచ్చి

## ✦ ఇద్దరూ.. ఇద్దరే ✦ పద్యపఠనంలో దిట్ట

తెలుగుతేజాలకు ప్రశంసలు 'అ..ఆ..ఇ..ఈ' వీటిని ఏమంటారు.. అమ్మభాషలో అక్షర కుసుమాలు ఎన్ని ఉన్నాయన్నది పిల్లల మాట అటుంచితే.. చాలా మంది పెద్దలు కూడా చెప్పలేరు. అంతెందుకు.. చాలా వరకు ఉపాధ్యాయులు కూడా వీటిని చెప్పలేని పరిస్థితి. దీన్ని బట్టి కమ్మనైన అమ్మభాష పరిస్థితి ఎంతటి దయనీయంగా ఉందో అర్థమవుతుంది. ఈ పరిస్థితుల్లో తెలుగుభాషపై అద్వితీయమైన పట్టు సాధించి అందరి మన్ననలను అందుకున్నారు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు.

\- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

తెలుగు భాష నేర్చుకోవడాన్ని స్థాయి తక్కువని, అవమానంగా భావిస్తున్ననేటి సమాజంలో ఆ భాషపై పట్టు సాధించడం కాదు.. అందరిలోనూ మిన్నగా నిలిచారు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వినీత,భావన. మధురమైన తెలుగు భాషను అభ్యసించడమే కాదు.. వ్యాసరచన, పద్య పఠనంతో పాటు తెలుగు కవుల గురించి చకచకా చెప్పగల్గుతున్నారు. ఇదే విషయాన్ని గత నెలలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో తమదైన రీతిలో భాషనేర్చి.. వన్నె తెచ్చి అందరి ప్రశంసలు అందుకున్నారు.

### మాతృభాషపై మక్కువ

నోరు తెరిస్తే మమ్మీ.. డాడీ.. చిన్నపాటి సంభాషణ కూడా ఆంగ్లంలో చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో జడ్పీ ఉన్నత పాఠశాల పరిధిలోని విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధిస్తున్నారు. ఈ ఇద్దరు విద్యార్థులే కాదు.. చాలా మంది అదే బాటన నడుస్తున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన పోటీల్లో భాషపై పట్టుతో ప్రశంసలు అందుకున్న విద్యార్థులతో పాఠశాల ఖ్యాతి మరింతగా పెరిగిందని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సంబంధం శెట్టి అన్నారు. ఇటీవల ఆ ఇద్దరు విద్యార్థులను సత్కరించారు. ఈ విషయమై ఎంఈవో బాలయ్య మాట్లాడుతూ తెలుగు భాషపై విద్యార్థులు పట్టు సాధించాలని కోరారు. మాతృభాషపై పట్టు ఏర్పడితేనే మిగిలిన భాషలు సులభసరళిలో నేర్చుకోవచ్చునని తెలిపారు. ఈ దిశగా శ్రీకాళహస్తి పరిధిలోని పలు పాఠశాలలపై తెలుగు బోధనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశంసలు అందుకున్న విద్యార్థులను ఆయన కూడా అభినందించారు.



మాతృభాషపై పట్టు సాధించి అందరి మన్నలను అందుకున్నవిద్యార్థినులను సత్కరిస్తున్న ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సంబంధంశెట్టి, ఉపాధ్యాయులు

**అనుకున్న సామర్థ్యాలు సాధించని సందర్భంలో పిల్లలు**

**మరల నేర్చుకోవడానికి అవకాశం కల్పించాలి.**

# నిర్మాణాత్మక మూల్యాంకనం
# (Formative Evaluation)

## అబ్బురపరచిన విద్యార్థుల సార్క్ సదస్సు




వివిధ దేశాధినేతల వేషధారణలో విద్యార్థులు

**శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మాదిరి దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకారమండలి సదస్సులో విద్యార్థులు అబ్బురపరిచారు. ఇటీవల స్వాతంత్ర్యం పొంది అభివృద్ధి చెందుతున్న దక్షిణాసియా దేశాలైన ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, భారతదేశం, నేపాల్, మాల్దీవులు, శ్రీలంక, పాకిస్తాన్ దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రుల వేషధారణలో విద్యార్థులు సమావేశం నిర్వహించారు. ద్వైపాక్షిక ఒప్పందాలు, చర్చలు ద్వారా తీసుకున్న నిర్ణయాలను కళ్లకు కట్టినట్లు చేశారు. వేషధారణ కూడా ఆ దేశ అధ్యక్షులు, ప్రధాన మంత్రుల్లాగే ధరించారు. టెర్రరిజం వ్యాప్తిని నిరోధించడం, పేదరికం నిర్మూలన, పైరసీపై పోరాటం, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వంటి అంశాలపై చర్చ సాగింది. విద్యార్థుల చర్చలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో బాలయ్య హాజరయ్యారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో ఈ మాదిరి సభ ఏర్పాటు చేశారు.

**పిల్లలు ఎలా, ఏమి, ఎక్కడ నేర్చుకుంటున్నారు? ఎలా సరిదిద్దాలి?**

# నిర్మాణాత్మక మూల్యాంకనం సాధనాలు (Formative Evaluation)

1. పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనల పరిశీలన
2. పిల్లలు రాసిన అంశాలు (నోట్స్, అసైన్ మెంట్లు)
3. లఘు పరీక్ష
4. ప్రాజెక్టు పనులు



# Lesson Plan / Unit Plan

1. ఉపాధ్యాయుని పేరు : కె. సురేష్
2. బోధిస్తున్న తరగతి : 8 వ తరగతి
3. పాఠం పేరు : 8.1 పటాల అధ్యయనం - విశ్లేషణ
4. కావలసిన పీరియడ్ల సంఖ్య: 8

# I. విషయావగాహన:

- నిర్దేశించిన సమాచారం ఆధారంగా పటాలు వివిధ రకాలుగా ఉంటాయని వర్గీకరిస్తారు.
- వివిధ కాలాలకు చెందిన పటాలను వివరించగలరు.
- ఆధునిక కాలంలో పటాల వినియోగం గూర్చి తెలియ చేయగలరు.
- అట్లాసు ఉపయోగాలను వివరించగలరు.
- పటాలలో ఎత్తు పల్లాలను చూపించగలరు.
- కాంటూరు రేఖలను నిర్వచించగలరు.
- జనాభా పటాన్ని తయారు చేయగలరు.
- పటాల ప్రాముఖ్యతను తెలియచేయగలరు.

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం:

- వివిధ కాలాల్లో పటాల తయారీపై తన అభిప్రాయం చెప్పగలరు.
- పటాల తయారీలో దూరాలు, దిశలు ఖచ్చితమైన కొలతలతో గీయాలని వ్యాఖ్యానించగలరు.
- వలసలను ఏర్పాటు చేసుకోవడానికి, అన్వేషణలు చేయడానికి, సైనిక వినియోగార్థం పటాలను తయారు చేసేవారని వ్యాఖ్యానించగలరు.

## III. సమాచార నైపుణ్యాలు:

**వివిధ ప్రాంతాల అన్వేషకుల సమాచారాన్ని క్రింది పట్టిక రూపంలో సేకరించగలరు.**

| వ. సంఖ్య | కాలం | అణ్వేషకుని పేరు | దేశం | కనుగొన్న ప్రాంతం లేదా మార్గం |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |

❑ పాఠ్య పుస్తకం ఆధారంగా వివిధ జిల్లాలకు చెందిన క్రింది సమాచారాన్ని క్రోడీకరించి పట్టిక తయారు చేయగలరు.

| వ. సం. | జిల్లా పేరు | సగటు వర్షపాతం | మృత్తికలు | అడవులు | ఖనిజాలు |
|---|---|---|---|---|---|
| 1 | | | | | |
| 2 | | | | | |
| 3 | | | | | |

- యుద్ధ సమయంలో సైన్యానికి పటాలు ఎందుకు ఉపయోగపడుతాయో జాబితా తయారుచేయగలరు.
- ప్రాచీన గ్రీకులకాలం నాటికి, నేటికి పటాల వినియోగంలో మార్పులు, వీటి మధ్య గల పోలికలు తేడాలు పట్టిక రూపంలో పొందుపరుస్తారు.

# IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:

- ప్రస్తుత కాలంలో పటాలు అందరికి అందుబాటులో ఉండటంపై ధనాత్మక దృక్పథంతో స్పందిస్తూ పటాల అవసరం గూర్చి తెలియ చేయగలరు.
- ప్రాచీన కాలంలో భౌగోళిక అన్వేషణలను స్పూర్తిగా తీసుకొని నేటి కాలంలోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారు.
- పటాల రూపకల్పనలో తను స్వంతంగా చిహ్నాలు రూపొందిచుకుంటారు.

## V. పట నైపుణ్యాలు:

- విద్యార్థులు పటాలను శాస్త్రీయంగా ఎలా రూపొందించాలో తెలుసుకొంటారు.
- తమ పాఠశాల, గ్రామ, మండల పటాలను గీయగలరు.
- పటాలలో సాంప్రదాయంగా వాడే కొన్ని సంకేతాలు గూర్చి తెలుసుకొంటారు.
- విషయ ఆధారిత పటాలను వర్గీకరించగలరు.
- శ్రీలంక, భారత దేశం, చైనా, ఆఫ్రికా, అరేబియా, ఆంధ్రప్రదేశ్ లను మ్యాపులలో గుర్తిస్తారు.
- భారతదేశ జనసాంద్రత చూపే పటాన్ని చదవగలరు, అర్థం చేసుకోగలరు, విశ్లేషించగలరు.
- ఆంధ్రప్రదేశ్ సగటు వర్షపాతం సూచించిన పటంను చదవగలరు, అర్థం చేసుకోగలరు.

# VI. ప్రశంస సున్నితత్వం:

- అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా పటాలను ఖచ్చితంగా గీయడానికి గ్రీకుల ప్రయత్నాలను ప్రశంసిస్తారు.
- ప్రాచీన కాలంలో ప్రఖ్యాత భౌగోళిక శాస్త్రవేత్తలలో ఒకరైన టాలమీ గీతలను ఉపయోగించి సవివరమైన పటాలు తయారు చేయడాన్ని ప్రశంసిస్తారు.
- ప్రాచీన కాలంలోని పటాలు ప్రపంచం మొత్తాన్ని చూపించకుండా కొంతభాగాన్ని మాత్రమే చూపించడాన్ని ఆశ్చర్యం వ్యక్తపరుస్తారు.

# టీచర్ నోట్స్:

- భూ ఉపరితలంపై ఉన్నటు వంటి విషయాలను ప్రతిబింబించేది పటము. అంటే భూభాగంపై ముఖ్యమని భావించే అంశాలను చూపించటానికి పటములను ఉపయోగిస్తాము. ఉదాహరణకు వర్షపాతం, నేల రకాలు, పంటలు, పాఠశాలలు.
- చిత్రం అంటే ఒక ప్రాంతం లేదా అంశంకు సంబంధించిన నిజమైన వాటిని దృగ్గోచరంగా గీయటం ద్వారా ప్రతిబింబించటం.
- మొదట పటాలను నాలుగు వేల సంవత్సరాల క్రితం సుమేరియన్లు తయారు చేసారు. వీటిని మట్టి పలకలపై చేసారు.
- మధ్యాహ్న సమయంలో సమాన పొడవుగల నీడలను కలుపుతూ అక్షాంశాలు గీస్తారు.

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి |
|---|---|---|---|
| 1 | వివిధ కాలాలలో పటాలు- సుమేరియన్ మట్టిపలక పటాలు, బాబిలోనియన్ మట్టి పలకల పటాలు | చర్చా పద్ధతి- ప్రశ్నోత్తర పద్ధతి | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, పాఠ్య పుస్తకము, చార్టులు, ఫ్లాష్ కార్డులు |
| 2 | గ్రీకు భౌగోళిక శాస్త్రజ్ఞులు తయారు చేసిన పటాలు | మైండ్ మ్యాపింగ్, కృత్యాధార పద్ధతి | ప్రపంచ పటం, ఇంటర్నెట్, పి.పి.టి. |

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి |
| --- | --- | --- | --- |
| 3 | అరబ్బులు గీసిన పటాలు | జట్టు కృత్యాలు – చర్చ | మ్యాపులు, పవర్ పాయింట్స్ |
| 4 | గెరార్డ్స్ మెర్కేటర్ – ప్రక్షేపణం | కృత్యాధార పద్ధతి – జట్టుకృత్యం | వీడియో ప్రదర్శన, మ్యాపులు, అట్లాసు, గ్లోబు. |

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి |
|---|---|---|---|
| 5 | వలసల ఏర్పాటు-అన్వేషణలు | వ్యక్తిగత కృత్యాలు – చర్చ | మ్యాపులు, అట్లాసు, భారతదేశ పటం చిత్రాలు |
| 6 | మనకాలంలో పటాలు వినియోగం | మైండ్ మ్యాపింగ్, కృత్యాధార పద్ధతి | అట్లాసు, భారతదేశ పటం, గ్లోబు, మ్యాపులు, |

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి |
|---|---|---|---|
| 7 | పటాలలో సాంప్రదాయంగా వాడే సంకేతాలు-జనాభాపటం | జట్టు కృత్యాలు – చర్చ<br>మైండ్ మ్యాపింగ్, కృత్యాధార పద్ధతి | మ్యాపులు, అట్లాసు, భారతదేశ పటం చిత్రాలు |
| 8 | ఎత్తుపల్లాలను చూపడం – కాంటూరు రేఖలు – అట్లాసు. | మైండ్ మ్యాపింగ్, కృత్యాధార పద్ధతి<br>జట్టు కృత్యాలు – చర్చ | కాంటూరు చిత్రాలు కలిగిన మ్యాపులు – వీడియో ప్రదర్శన |

# ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:

- ఈ పాఠ్యాంశ భోధనద్వారా విద్యార్థులు స్వతహాగా ఒక ప్రాంత పట తయారీ విధానాన్ని తెలుసుకోగలుగుతారు.
- పట తయారీలో పాటించవలసిన జాగ్రత్తలు గుర్తించగలుగుతారు.
- పటాల వినియోగాన్ని, వాటి ఆవశ్యకతను గుర్తించగలుగుతారు.
- వివిధ రకాల పటాలను వర్గీకరించగలిగే నైపుణ్యాలను పెంపొందించుకుంటారు.

# నిర్మాణాత్మక మూల్యాంకనం – నిర్వహణ – 50 మార్కులు

| నెల | నిర్వహించాల్సిన పరీక్ష |
|---|---|
| జూలై | ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 1 |
| ఆగష్టు | ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 2 |
| నవంబర్ | ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 3 |
| ఫిబ్రవరి | ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 4 |

# నిర్మాణాత్మక మూల్యాంకనం – నిర్వహణ – 50 మార్కులు

| క్ర.సం | అంశం | కేటాయించిన మార్కులు | ఆధారాలు |
| --- | --- | --- | --- |
| 1. | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనల పరిశీలన | 10 మార్కులు | మేథోమథనం, జట్టుపనుల్లో పాల్గొనడం, జంకు లేకుండా ప్రశ్నించడం, స్పందించగలగడం, మాట్లాడగలగడం, పద్యాలు, గేయాలు పాడడం మొదలగునవి పరిశీలించడం, డైరీలో రాయడం. |
| 2. | పిల్లలు రాసిన అంశాలు | 10 మార్కులు | నోటుబుక్కులు, అసైనుమెంట్లు, పోర్టుఫోలియోలు, పాఠ్యపుస్తకాలలో గుర్తించడం, రాయడం, కృత్యపత్రాలు |
| 3. | లఘుపరీక్ష (స్లిప్‌టెస్టు) | 20 మార్కులు | పిల్లలు రాసిన జవాబు పత్రాలు / జవాబులు రాసిన నోటుబుక్కులు |
| 4. | ప్రాజెక్టు పనులు | 10 మార్కులు | ప్రాజెక్టుపని నివేదికలు |
| 5. | మొత్తం | 50 మార్కులు | – |



# లఘు పరీక్ష



- రాత పరీక్ష 20 మార్కులకు నిర్వహించాలి.
- ఎప్పుడైన నిర్వహించుకోవచ్చు
- ఈ పరీక్షకు ప్రత్యేకంగా ఒక నోటు పుస్తకం కేటాయించి దానిలోనే సమాధానాలు రాయమనాలి.

# గ్రేడింగ్ చేయడం ఎలా?

- ఒక విద్యార్థి నాలుగు సాధనాలలో పొందిన మార్కుల ఆధారంగా గ్రేడును ఇవ్వాలి.
- రవి నాలుగవ తరగతి చదువుతున్నాడు. అతడు నాలుగు సాధనాలలో పొందిన మార్కులు ఈ విదంగా ఉన్నాయి.

| విషయం | నిర్మాణాత్మక మూల్యాంకనం - 1 | | | | | |
|---|---|---|---|---|---|---|
| | పిల్లల భాగస్వామ్యం -ప్రతి స్పందనలు (10మార్కులు) | రాత అంశాలు (10మార్కులు) | ప్రాజెక్టు పనులు (10మార్కులు) | లఘు పరీక్ష (20మార్కులు) | పొందిన మార్కులు | గ్రేడు |
| సాం. శాస్త్రం | 8 | 7 | 9 | 16 | 40 | ఎ |

# సంగ్రహణాత్మక మూల్యాంకనం


# (Summative Evaluation)

# సంగ్రహణాత్మక మూల్యాంకనం
# (Summative Evaluation)

| నెల | నిర్వహించాల్సిన పరీక్ష |
|---|---|
| సెప్టెంబర్ | 1 |
| డిసెంబర్ | 2 |
| ఏప్రిల్ | 3 |

# సమ్మేటివ్ అసెస్‌మెంట్ (సంకల్పిత మదింపు) ఎలా నిర్వహించాలి?

సమ్మేటివ్ అసెస్‌మెంట్ కూడా నిర్దేశిత సామర్థ్యాలలో పిల్లల ప్రగతిని పరిశీలించే పరీక్ష వంటిది. ఇది కూడా బట్టీ పట్టడం, యాంత్రికంగా రాయడం, ఒత్తిడి లేనిదిగా ఉండాలి. నిర్దేశించిన సిలబస్ పూర్తయిన తర్వాత వ్రాత లేదా మౌఖిక పరీక్షల రూపంలో సమ్మేటివ్ అసెస్‌మెంట్ చేయాలి. దీనిని ఎలా నిర్వహించాలో పరిశీలిద్దాం.





మౌఖిక విభాగంలో

అన్ని సామర్థ్యాలపై

పరిశీలించవచ్చు

లేదా కొన్నింటిపైననే

పరిశీలించవచ్చు.

# ఏయే సామర్థ్యాలను మౌఖికంగా పరిశీలించాలి అనేది ఉపాధ్యాయుడి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.



## బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీలు

**శ్రీకాళహస్తి:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం: డీఎస్పీ

**శ్రీకాళహస్తి:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీకాళహస్తి డీయస్పీ అభిషేకం కోరారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం అరుణోదయ చిల్డ్రన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'బాల్య వివాహాలు-భావి జీవితంలో విషాదాలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీయస్పీ అభిషేకం




# క్విజ్, సెమినార్, డిబేట్ వంటి వాటి ద్వారా కూడా మౌఖిక పరీక్ష నిర్వహించవచ్చు.

# సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లో ఫలితాలు పిల్లలకు వివరించి తమ సామర్థ్యాన్ని మరికొంత మెరుగు పరుచుకోవడానికి అవకాశం కల్పించాలి.






బాలుర పాఠశాలలో ఎన్‌సీసీ దినోత్సవంలో పాల్గొన్న క్యాడెట్లు, ఉపాధ్యాయులు

**శ్రీకాళహస్తి:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఒక్కో మొక్కను ఒక్కో విద్యార్థికి దత్తత ఇచ్చారు. విద్యార్థి దశ నుంచే సేవా గుణాన్ని అల వరచుకోవాలని కోరారు. ఎన్‌సీసీ వలన విద్యార్థుల్లో క్ర శిక్షణ పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ ర్యక్రమంలో ఎంఈవో ఏ.బాలయ్య, ఎన్‌సీసీ అధి మోహన్, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం సంబంధం మస్తానయ్య, సురేష్, ధరణి తదితరులు పాల్గొన్నారు.




# విషయావగాహన




| క్ర.సం | ద్యాప్రమాణం | ప్రశ్నించే ధానం |
| --- | --- | --- |
| 1 | **విషయావగాహన**<br><br> | • ముఖ్య భావనలు<br>• పోలికలు, సంబంధాలు<br>• భేదాలు చెప్పడం<br>• వర్గీకరించడం<br>• వరించడం<br>• ఉదాహరణలివ్వడం<br>• కారణాలు చెప్పడం<br>• ప్రాముఖ్యతను గుర్తించడం<br>మొదలగున |




# ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం.

# ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం.

విద్యార్థులందరు పాఠాన్ని వ్యక్తిగతంగా చదవాలి. విద్యార్థులు పాఠానికి సంబంధించి ప్రశ్నలు అడగడం, ఇతర విద్యార్థులచే అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడం చేయాలి. అలాగే ఉపాధ్యాయుడు విద్యార్థులు ప్రశ్నలు అడగడం కొరకు, విద్యార్థులే సమాధానాలు చెప్పేటట్లు ప్రోత్సహించాలి. విద్యార్థులు సమాధానాలు చెప్పని ప్రశ్నలకు ఉపాధ్యాయుడు సమాధానాలు ఇవ్వాలి.





విద్యార్థి మనం
ఇచ్చిన అంశాన్ని
చదివి, అర్థం
చేసుకొని ఆ
అంశం పట్ల
వ్యాఖ్యానించ
గలిగే ప్రశ్నలు

| క్ర.సం | ద్యాప్రమాణం | ప్రశ్నించే ధానం |
|---|---|---|
| 2 | **ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం.**<br>(సాధ్య మైనంత వరకు పాఠ్యపుస్తకంలోని **Case Study** సంఘటన / సన్నివేశంలను ఎంచుకోవాలి.) | **Case Study** ని చది అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం.<br>సమాచారం ఆధారంగా వ్యాఖ్యానించడం<br>ఒక అంశంపై సొంత అభిప్రాయాన్ని వ్య క్తం చేయడం.<br>చది తెలుసుకోవడం.<br>జరిగిన దానిని వర్ణించి చెప్పడం<br>చక్షణ చూపడం<br>క్రమానుగత మార్పులను పరిశీలించడం.<br>ఆధారాలు ద్వారా నాటి పరిస్థితులను అర్థం చేసుకోవడం.<br>ప్రభావాన్ని అర్థం చేసుకోవడం. |



# సమాచార నైపుణ్యాలు

# సమాచార నైపుణ్యాలు

సమాచార నైపుణ్యాలలో సమాచారాన్ని సేకరించడం, పట్టికలో నమోదు చేయడం, విశ్లేషించడం, నిర్ధారణకు రావడం జరగాలి. విద్యార్థులు వ్యక్తిగతంగా సమాచారాన్ని సేకరించి, జట్లలో విశ్లేషించి, నిర్ధారణకు రావడం జరగాలి.

# సమాచార నైపుణ్యాలు

ప్రాజెక్టు పనులను ప్రశ్నాపత్రంలో ఇవ్వరాదు.

సమాచారాన్ని ఇచ్చి పట్టిక తయారు చేయమనడం.

సమాచారాన్ని ఇచ్చి విశ్లేషించమనడం.

పట్టిక/సమాచారాన్ని గ్రాఫ్ రూపంలోకి మార్చమనడం.

గ్రాఫ్ లు ఇచ్చి విశ్లేషించమనడం, ప్రశ్నించడం వంటివి ఇవ్వవచ్చు.

| క్ర.సం | ద్యాప్రమాణం | ప్రశ్నించే   ధానం |
| --- | --- | --- |
| 3 | **సమాచార నైపుణ్యాలు**<br>(సమాచారాన్ని సేకరించి పట్టికలు, జాబితాలలో నమోదు చేయడం, ఇచ్చిన పట్టికను / సమాచారాన్ని  శ్లేషించి ప్రశ్నలకు జవాబులివ్వడం వంటి కూడా ఇవ్వవచ్చు). | • సర్వేలు, ఇంటర్వ్యూలు మొదలైన వాని ద్వారా సమాచారాన్ని సేకరించడం.<br>• ఇచ్చిన సమాచారాన్ని  శ్లేషించడం.<br>• సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడం.<br>• సందర్శనల నివేదికలను రూపొందించడం.<br>• సేకరించిన సమాచారం ఆధారంగా పరిస్థితులను అవగాహన చేసుకుని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం.<br>• పట్టికలు, జాబితాలు రూపొందించడం.<br>• నమూనాలు, పాటలు, నాణేలు, చిత్రాలు మొదలైన వానిని సేకరించడం.<br>• ప్రముఖ వ్యక్తుల గురించి సేకరించిన సమాచారం ఆధారంగా జీ  త చరిత్రలు తయారు చేయడం. |

# సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన, ప్రశ్నించడం

## సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:

సమకాలీన అంశాలపై ప్రతిస్పందనలో విద్యార్థులను జట్లుగాచేసి, సమకాలీన అంశాలపై చర్చించుటకు అవకాశం కల్పించాలి. విద్యార్థులు ఒకరి అభిప్రాయాలు మరొకరు పంచుకోవాలి.

| క్ర.సం | ద్యాప్రమాణం | ప్రశ్నించే ధానం |
|---|---|---|
| 4 | **సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన, ప్రశ్నించడం** | • సామాజిక, సమకాలీన అంశాల ప్రభావాన్ని గుర్తించడం<br>• నిర్ధారణకు రావడం.<br>• కారణాలను తెలుసుకోవడం, గుర్తించడం.<br>• అభిలషణీయ లువలను ఆచరించడం.<br>• హేతుబద్ధమైన వాదనలు చేయగలగడం. |



# పట నైపుణ్యాలు

# పట నైపుణ్యాలు

పట నైపుణ్యాలలో పటాన్ని గీయడం, పటంలో గుర్తించడం, పటాన్ని చదవడం వంటివి విద్యార్థులచే జట్లలో చర్చింప చేయాలి. గుర్తింపచేయాలి. ఉదా: పాఠశాల, గ్రామ పటం గీయడం. భారతదేశ పటంలో ప్రదేశాలను పిల్లలచే గుర్తించడం. భారతదేశ పటంలో సరిహద్దులను పరిశీలించి విశ్లేషించడం.

| క్ర.సం | ద్యాప్రమాణం | ప్రశ్నించే ధానం |
|---|---|---|
| 5 | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన<br><br> | • పటాన్ని గీయడం.<br>• పటాన్ని చదవడం.<br>• పటంలో గుర్తించడం<br>• చిత్రాలను అవగాహన చేసుకోవడం.<br>• చిత్తు పటాలు గీయడం.<br>• వాస్తవ దూరం పటంలో దూరం పట్ల అవగాహన |


ప్రశంస -
సున్నితత్వం

# ప్రశంస – సున్నితత్వం

వివిధ అంశాలలోని విలువలను, వాటి ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించి ప్రశంసించేలా ప్రశ్నలు ఉండాలి.

| క్ర.సం | ద్యాప్రమాణం | ప్రశ్నించే ధానం |
|---|---|---|
| 6 | ప్రశంస మరియు సున్నితత్వం | • లువలను, ఆదర్శాలను పాటించడం.<br>• మానవత్వాన్ని చూపడం.<br>• సాంప్రదాయాలను గౌర ంచడం.<br>• భారతీయ ఔన్నత్యానికి గర్వించడం.<br>• కళలు, సంస్కృతులలోని వై ధ్యాన్ని ప్రశంసించడం.<br>• మంచి సాహిత్యాన్ని ఆస్వాదించడం.<br>• సామాజిక ఆస్తులను, కట్టడాలను పరిరక్షించడం.<br>• ప్రశంస, అభినందన వ్యక్తపరచడం. |

**భారత్వ పట్టిక 6 నుండి 9 తరగతులు**

| సామర్థ్యం | భారత్వ శాతం | మార్కులు | ప్రశ్నల రకం |
|---|---|---|---|
| I. విషయావగాహణ | 40% | 40 మార్కులు | వ్యాసరూప, లఘు, లక్ష్యాత్మక ప్రశ్నలు |
| II. చదివి అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం | 10% | 10 మా. | వ్యాసరూప |
| III. సమాచార నైపుణ్యాలు | 15% | 15 మా. | లక్ష్యాత్మక / లఘు సమాధాన |
| IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన | 10% | 10 మా. | వ్యాసరూప |
| V. పటనైపుణ్యాలు | 15% | 15 మా. | లక్ష్యాత్మక |
| VI. ప్రశంస | 10% | 10 మా. | వ్యాసరూప |

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక (సంగ్రహణాత్మక మదింపు) సమ్మేటివ్–Summative Test

| క్ర.స ం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | Essay Each 10 Marks | Short Essay Each 5 Marks | Very Short Essay Each 1 Mark | Objective type Each ½ Mark | Total Marks |
|---|---|---|---|---|---|---|---|
| I | విషయావగాహన | 40.0 % | 4-2<br>20 | 4-2<br>10 | 5-5<br>5 | 10-10<br>5 | 40 |
| II | ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం. | 10 % | 1<br>10 | - | - | - | 10 |
| III | సమాచార నైపుణ్యాలు | 15 % | 1<br>10 | 1<br>5 | - | - | 15 |
| IV | సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన, ప్రశ్నించడం | 10 % | 2-1/1-1<br>10 | - | - | - | 10 |
| V | పట నైపుణ్యాలు | 15 % | 1<br>10 | - | 5<br>5 | - | 15 |
| VI | ప్రశంస - సున్నితత్వం | 10 % | 2-1/1-1<br>10 | - | - | - | 10 |
| | మొత్తం | 100 % | | | | | 100 |

# జవాబులు వ్రాయాల్సిన ప్రశ్నలు ఎన్ని? ఎలా?

| | ప్రశ్న నం. | ఎన్ని వ్రాయాలి | మార్కులు | మొ.మా. |
|---|---|---|---|---|
| విషయావగాహన | 1-4 ప్రశ్నలు-జవాబులు<br>5-8 ప్రశ్నలు-జవాబులు<br>9-13 ప్రశ్నలు-జవాబులు<br>14-18 ఖాళీలు - పూరించుట<br>19-23 జతపరచుట | 2<br>2<br>5<br>5<br>5 | 20<br>10<br>5<br>2.5<br>2.5 | 40 మా |
| ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం. | 24a/24b వ్యాఖానం-జవాబు | 1 | 10 | 10 మా |
| సమాచార నైపుణ్యాలు | 25 పట్టిక తయారు చేయుట<br>26 ప్రశ్నలు-జవాబులు | 1<br>1 | 5<br>10 | 15 మా |
| సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన, ప్రశ్నించడం | 27-28 ప్రతిస్పందన-జవాబు | 1 | 10 | 10 |
| పట నైపుణ్యాలు | 29 వివరణ/జవాబు<br>30 గుర్తించడం | 5<br>5 | 10<br>5 | 15 |
| ప్రశంస - సున్నితత్వం | 31-32 ప్రశంస-జవాబు | 1 | 10 | 10 |

# గ్రేడింగ్ రిజిష్టర్

విషయం: -------------- తరగతి:--------------

## నిర్మాణాత్మక మూల్యాంకనం-1

| విద్యార్థి పేరు | 1 | 2 | 3 | 4 | పొందిన మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|
| రవి | 7 | 7 | 9 | 17 | 40 | ఎ |
| | | | | | | |
| | | | | | | |

# గ్రేడింగ్ రిజిష్టర్

**విషయం: --------------**　　　　**తరగతి:------------**

## సంగ్రహణ మూల్యాకనం-1

| విద్యార్థి పేరు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | పొందిన మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| రమణ | 30 | 10 | 10 | 5 | 10 | 7 | 72 | A |
| | | | | | | | | |

| CCE GRADING TABLE | | | | | | |
|---|---|---|---|---|---|---|
| MARKS | C | B | B+ | A | A+ | MARKS |
| 5 | 0-2 | 2.1-2.5 | 2.6-3.5 | 3.6-4.5 | 4.6-5 | 5 |
| 10 | 0-4 | 4.1-5 | 5.1-7 | 7.1-9 | 9.1-10 | 10 |
| 15 | 0-6 | 6.1-7.5 | 7.6-10.5 | 10.6-13.5 | 13.6-15 | 15 |
| 20 | 0-8 | 8.1-10 | 10.1-14 | 14.1-18 | 18.1-20 | 20 |
| 25 | 0-10 | 10.1-12.6 | 12.7-17.6 | 17.7-22.6 | 22..7-25 | 25 |
| 30 | 0-12 | 12.1-15 | 15.1-21.1 | 21.2-27.1 | 27.2-30 | 30 |
| 35 | 0-14 | 14.1-17.6 | 17.7-24.6 | 24.7-31.6 | 31.7-35 | 35 |
| 40 | 0-16 | 16.1-20 | 20.1-28 | 28.1-36 | 36.1-40 | 40 |
| 45 | 0-18 | 18.1-22.7 | 22.8-31.7 | 31.8-40.7 | 40.8-45 | 45 |
| 50 | 0-20 | 20.1-25 | 25.1-35.2 | 35.3-45 | 45.1-50 | 50 |
| 100 | 0-40 | 40.1-50 | 50.1-70.4 | 70.5-90.4 | 90.5-100 | 100 |
| 150 | 0-60 | 60.1-75.7 | 75.8-105.7 | 105.8-135.7 | 135.8-150 | 150 |
| 200 | 0-80 | 80.1-100 | 101-140 | 141-180 | 181-200 | 200 |



# Thank you

K. Suresh, S.A., S.S.,

Z.P. (Boys) High School,

SRIKALAHASTI

# FOR MORE SOCIAL STUDIES

**PPTs, Videos, Previous Question Papers, Model papers, Lesson Plans, Teaching Notes, Materials, Maps……etc., in Telugu and English Mediums of APSCERT syllabus.**

**Visit**



K. SURESH

http://sureshsrikalahasti.weebly.com/

gurudeva.com - new

http://mana social.weebly.com

https://www.youtube.com/user/1973shekar

https://www.youtube.com/user/kunaatisuresh